RNI-TELTEL/2017/72695

5 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :212

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెలంగాణ ఓటర్లు 3 కోట్ల 17 లక్షల 17 వేల 389 మంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కౌంట్ డౌన్ మొదలైపోయింది.. అతి ముఖ్యమైన ఓటర్ల జాబితా ఫైనల్ అయ్యింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం ఓటర్లు 3 కోట్ల 17 లక్షల 17 వేల 389 మంది అని కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. మూడు రోజుల పర్యటనలో భాగంగా.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే అక్టోబర్ 4వ తేదీన.. తెలంగాణ రాష్ట్ర ఓటర్ల తుది జాబితా ప్రకంటించారు.

**2023, జనవరి 5వ తేదీ తర్వాత 17 లక్షల 42 వేల 470 మంది కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఇది 5.8 శాతం పెరుగుదల**

**పురుష ఓటర్లు కోటి 58 లక్షల మంది**

**మహిళా ఓటర్లు ఒక కోటి 58 లక్షల మంది**

**8 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 8 లక్షల 11 వేల 640 మంది**

**6 లక్షల 10 వేల 694 ఓట్లను తొలగించారు. వీళ్లలో కొంత మంది చనిపోయారు.. మరి కొంత మంది ఓటును బదిలీ చేసుకున్నారు.. మరికొన్ని బోగస్ ఓట్లు కారణంగా తొలగించబడ్డాయి.**

**5 లక్షల 80 వేల 208 ఓటర్ల ఇంటి నెంబర్లలో సవరణలు, మార్పులు చేయబడ్డాయి.**

## బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ కు ఈడీ సమన్లు

- ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ కేసులో రణబీర్ కు సమన్లు
- యాప్ ను రణబీర్ ప్రమోట్ చేస్తున్నారన్న ఈడీ
- ఇప్పటికే ఈ యాప్ పై ఈడీతో పాటు పలు రాష్ట్రాల పోలీసుల విచారణ



వివరాలు 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అరెస్ట్




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపు 10 గంటల సోదాల తర్వాత ఎంపీ సంజయ్ సింగ్ ను అరెస్ట్ చేశారు.

# మోదీని చూస్తే కేసీఆర్ గజగజ వణుకుతున్నారు

### తెలంగాణ మీ కుటుంబమైతే దళితుడిని సీఎం ఎందుకు చేయలేదు..?

- మంత్రి కేటీఆర్ ను ప్రశ్నించిన బీజేపీ సీనియర్ నేత
- బీఆర్ఎస్ పార్టీ నిట్టనిలువునా చీలిపోయే అవకాశం ఉందని వెల్లడి
- కేటీఆర్ సీఎం అయితే తెలంగాణ ప్రజలు సహించలేరని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో.. ఆయన కుటుంబ ఆస్తులపై ప్రజలు ఆలోచించాలని బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ నిజ స్వరూ పాన్ని ప్రధాని మోదీ బయటపెట్టారని.. మోదీని చూస్తే కేసీఆర్ గజగజ వణుకుతున్నారని ఆరోపించారు బండి సంజయ్. ప్రగతి భవన్ లో అలజడి మొదలైందని.. బీఆర్ ఎస్ నిట్టనిలువునా చీలడం ఖాయమని జోస్యం చెప్పారు బండి సంజయ్. మోదీని టూరిస్ట్ అని ఎలా విమర్శిస్తారని ప్రశ్నించిన బండి సంజయ్.. బీఆర్ఎస్ అభివృద్ధికి వ్యతిరేకమని.. తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ రెచ్చగొడుతున్నారని ప్రజలు ఆలోచించాలని అన్నారు బండి సంజయ్. తెలంగాణలో మోదీ 20 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారని బండి సంజయ్ స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, రైల్వే లైనులు నరేంద్ర మోదీ అందిస్తున్నారని ప్రజలకి తెలిసి పోయింది.. మోదీని ప్రపంచ దేశాలు ఒక హీరోలాగా చూస్తున్నారు.. ఇది మింగుడు పడని బీఆర్?ఎస్ కేసీఆర్ కుటుంబం దేశ ప్రధాని మీద చిల్లర ఆరోపణలు చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణలో నలుగురు మాత్రమే బాగుండాలని కోరుకుంటున్నా రు.. కేసీఆర్ కుటుంబం తప్పా వేరే వ్యక్తి పార్టీ అధ్యక్షుడు ఎందుకు కావడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. మోదీ పర్యటన తరువాత ప్రగతిభవన్?లో భూకంపం వచ్చిందన్నారు. మోదీ కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడితే కేసీఆర్ కుటుంబంలో లొల్లి షురూ అయిందన్నారు. కేటీఆర్ ముఖ్యమంత్రి అనగానే బిఆర్ఎస్ పార్టీ చీలి పోయే పరిస్థితి వచ్చిందన్నారు బండి సంజయ్.

## సీఎం కనబడటం లేదు.. ఎక్కడ ఉన్నారు



హైదరాబాద్(శుభ తెలంగాణ): పసుపు బోర్డు ఏర్పాటుతో పింకీలు జీర్ణించుకోలేకపోతున్నారంటూ మండిపడ్డారు నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటుపై కేంద్రం నోటఫికేషన్ కూడా విడుదల చేసిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు ఇప్పుడు ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదన్నారు. గత ఎన్నికల్లో పసుపు రైతులు తనకు ఓట్లు వేయలేదని, వారికి

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణ నీళ్ల పంచాయితీపై కొత్త ట్రిబ్యునల్..

- ప్రధాని నివాసంలో కేంద్ర కేబినెట్ భేటీ..కృష్ణా జలాల పంపిణీ వివాదంపై కీలక నిర్ణయం
- బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర కేబినేట్ అత్యవసర భేటీ
- కృష్ణా జలాల పంపిణీ బాధ్యతలను రెండవ కృష్ణా ట్రైబ్యునల్‌కు అప్పగిస్తూ కేంద్రం నిర్ణయం
- కేబినెట్ భేటీ వివరాలను వెల్లడించిన మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని నరేంద్ర మోదీ అధ్య క్షతన బుధవారం ఆయన నివాసంలో జరిగిన కేబినెట్ అత్యవసర భేటీలో తెలంగాణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదానికి పరిష్కారం దిశగా కృష్ణా ట్రైబ్యునల్‌కు–2 అదనపు

వివరాలు 2లో..

## తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్.. పసుపు బోర్డుకు ఆమోదం

### ట్రైబల్ యూనివర్సిటీ, పసుపు బోర్డుకు కేంద్ర కేబినెట్ ఓకే

### ట్రైబ్యునల్‌కు కృష్ణా జలాల పంపిణీ బాధ్యత

### ఉజ్వల గ్యాస్ సిలిండర్ రాయితీ రూ.300 కు పెంపు

హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర కేబినెట్ బుధవారం కీలక నిర్ణయా లకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు సంబంధించి ముఖ్యమైన మూడు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగు జిల్లాలో రూ.889 కోట్లతో సమ్మక్క–సారక్క గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డుకు అంగీకారం తెలిపింది. పసుపు బోర్డు ఏర్పాటుకు నోటిఫికేషన్ సైతం విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య వివాదంగా మారిన కృష్ణా నీటి కేటాయింపుల వివాదాల పరిష్కార బాధ్యత ట్రైబ్యునల్ కు అప్పగించింది.

వివరాలు 2లో..




## ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ లేచేది లేదు..



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎవరెన్ని ట్రిక్కులు చేసినా కాంగ్రెస్ గెలిచేది లేదు.. బీజేపీ లేచేది లేదన్నారు మంత్రి హరీశ్ రావు. కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపిస్తారని చెప్పారు. మోసపూరిత మాటలు చెప్పే కాంగ్రెస్ ను నమ్మొద్దని చెప్పారు. కొడంగల్ బహిరంగ సభలో మాట్లాడిన హరీశ్ రావు.. 3 గంటల కరెంట్ కావాలనుకున్న వాళ్లు.. కాంగ్రెస్ కు, 24 గంటల కరెంట్ కావాలంటే బీఆర్ఎస్ కు ఓటేయాలని సూచించారు.

వివరాలు 2లో..

## చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

- చంద్రబాబు అరెస్ట్ తనను వ్యక్తిగతంగా బాధించిందన్న తలసాని
- చంద్రబాబు ఒకప్పుడు ఢిల్లీలో చక్రం తిప్పారని వ్యాఖ్య
- టీడీపీ అధినేత పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు విచారకరమన్న మంత్రి
- 73 ఏళ్ల వయస్సులో అరెస్ట్, విచారణ పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదన్న తలసాని

వివరాలు 2లో..



## రాష్ట్రం వచ్చాక ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోలేదు.. మేం చీటర్స్ కాదు.. ఫైటర్స్

### ప్రధాని మోదీ విమర్శలకు కేటీఆర్ కౌంటర్

### 2018లో బీఆర్ఎస్ తో పొత్తుకు బీజేపీనే ప్రయత్నించిందన్న మంత్రి

### కేసీఆర్‌ను ఓడించేందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని విమర్శ

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎన్డీఏలో బీఆర్ఎస్‌ను చేర్చుకోవాలన్న సీఎం కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తాము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన కేటీఆర్ స్పష్టం చేశారు.



## రాష్ట్రం వచ్చాక ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోలేదు..

# మేం చీటర్స్ కాదు.. ఫైటర్స్

- మొదటి పేజి తరువాయి

తమకు ఆ అవసరం కూడా లేదన్నారు. ఇతర పార్టీల నుంచి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా పట్టించుకోలేదన్నారు. తాము ఫైటర్స్.. చీటర్స్ కాదు అని స్పష్టం చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. అవసరం అయితే బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ చెప్పిన న్యూస్ క్లిప్పింగ్‌ను షేర్ చేశారు.'అనేక అభ్యర్థనలు వచ్చినప్పటికీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోలేదు. నిజానికి బలవంతుడైన కేసీఆర్ గారిని ఓడించేందుకు విపక్షాలే తమ సైద్ధాంతిక విభేదాలను పక్కనబెట్టి ఏకతాటిపైకి వచ్చాయి. 2018లో బిగ్గెస్ట్ ఝూటా పార్టీ (బీజేపీ), దాని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ ద్వారా బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవడానికి కబురు పంపింది. తమ ఢిల్లీ పెద్దల ఆమోదం లేకుండానే ఈ ఆఫర్ వస్తుందా? మరుసటి నిమిషంలోనే బీఆర్ఎస్ ఆ ఆఫర్ ను పూర్తిగా తిరస్కరించింది. అసలు 105 అసెంబ్లీ సెగ్మెంట్లలో డిపాజిట్లు కూడా రాని పార్టీతో బీఆర్ఎస్ ఎందుకు పొత్తు పెట్టుకోవాలి? సొంతంగా అధికారంలోకి వచ్చే బలం ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఏం అవసరం? కట్టు కథలు అల్లుతున్న రాజకీయ పర్యాటకులు ఇది తెలుసుకోవాలి. మేం చీటర్స్ కాదు.. ఫైటర్స్' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# సీఎం కనబడటం లేదు.. ఎక్కడ ఉన్నారు

వారే వేసుకున్నారని, ఇప్పుడు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తుండడంతో ఈసారి జరిగే ఎలక్షన్స్ లో తమకే ఓట్లు వేస్తారని చెప్పారు.గతేడాది 1600 కోట్ల రూపాయల పసుపు ఎగుమతి జరిగిందని, ఈ ఏడాది 8 వేల 400 కోట్ల రూపాయలకు పెంచాలనే టార్గెట్ ప్రధాని మోదీ ఇచ్చారని చెప్పారు. 15 రోజుల నుంచి ముఖ్యమంత్రి గురించి ఎవరికీ తెలియడం లేదన్నారు. సీఎం కేసీఆర్ కనబడటం లేదు.. ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హెల్త్ బులిటెన్ వచ్చిందా..? అని ప్రశ్నించారు. నిన్న (అక్టోబర్ 3న) సిద్దిపేట రైల్వేస్టేషన్ లో ప్రెస్మీషన్ తో హరీష్ రావు మాట్లాడారంటూ మండిపడ్డారు. ఎవరైనా గవర్నమెంట్ కార్యక్రమానికి పార్టీ జెండాలు పట్టుకుని వస్తారా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు రిజక్ట్ చేయాలన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఇప్పటికే 10 నోటీసులు వచ్చాయని, మళ్లీ ఎప్పుడు వస్తాయో తెలియదన్నారు. రేవంత్ రెడ్డిపై మీకు ఎందకంత ప్రేమ అని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసు ఎందుకు ముందుకు వెళ్లడం లేదని, రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బీఆర్ఎస్ కు సీటు ఇచ్చినట్టే అన్నారు. కేసీఆర్ ఇంట్లో కూర్చుని జనాలను కాంగ్రెస్ పార్టీలోకి పంపిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆరే డబ్బు సమకూర్చుతారని చెప్పారు. మళ్లీ గెలిచిన వాళ్లు బీఆర్ఎస్ లోకి వస్తారన్నారు. ఇప్పటి వరకు

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇవ్వలేదన్నారు. జాతీయ హోదా కావాలని ఇష్టం లేకనే... కేంద్రంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీ మునుగుతోం దన్నారు ఎంపీ అర్వింద్. పసుపు బోర్డు ఏర్పాటుతో రైతుల దశాబ్దాల కల నెరవేర్చామన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ లేచేది లేదు.. కాంగ్రెస్ గెలిచేది లేదు

కర్ణాటకలో రైతుబంధు, 4 వేల పెన్షన్ ఇవ్వని కాంగ్రెస్ తెలంగాణలో ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ హయాంలో కొడంగల్ వెనుకబడిందన్నారు హరీశ్ రావు. రేవంత్ రెడ్డి ఉంటే ఇంకా పదేళ్లయినా మంచినీళ్లు రాకపోయేవన్నారు. గతంలో మూడురోజులకోసారి నల్ల వచ్చేదని..ఇపుడు ప్రతి రోజు నీళ్లు వస్తున్నాయని చెప్పారు. పట్నం నరేందర్ రెడ్డి వచ్చాకే కొడంగల్ అభివృద్ధి జరిగిందని చెప్పారు.కొడంగల్ కు రేవంత్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు.మల్కాజ్ గిరికి పారిపోయిన రేవంత్..అక్కడ ఏం చేయలేదన్నారు. మాటలు కావాలుకునే వాళ్లు రేవంత్ వైపు.. పనులు కావాలానుకునే వాళ్లు నరేంద్ రెడ్డి వైపు ఉండాలన్నారు హరీశ్ రావు. పాలమూరుకు నీళ్లు కావాలంటే పట్నం నరేందర్ రెడ్డి మళ్ల గెలవాలన్నారు. సంవత్సరంలోనే పాలమూరుకు సాగు నీళ్లు వస్తయని హామీ ఇచ్చారు .పేదలకు సాయం చేసేది బీఆర్ఎస్ ప్రభుత్వమని చెప్పారు.

## రండి.. దొరగడీలను బద్దలుగొట్టండి..

# కేసీఆర్‌కు బుద్ధి చెప్పండి.. ఎక్స్‌లో కిషన్‌రెడ్డి పిలుపు

- తెలంగాణలో ముదురుతున్న బీజేపీ-బీఆర్ఎస్ వ్యవహారం
- ఎక్స్ వేదికగా కేసీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలతో విరుచుకుపడిన కిషన్‌రెడ్డి
- ఉద్యమకారులపై బురదజల్లి పార్టీ నుంచి వెలేసిన నీచబుద్ధి కేసీఆర్‌ది అంటూ విమర్శలు
- కల్వకుంట్ల కుటుంబం మోసాన్ని ఇప్పటికైనా గుర్తించాలని విజ్ఞప్తి
- పదవులు దూరం చేశారన్న ఒకే ఒక్క కారణంతో ప్రధానిపై దిగజారి మాట్లాడుతున్నారని ఆవేదన



చూస్తుంటే తెలంగాణలో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం పతాకస్థాయికి చేరినట్టు కనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 1, 3 తేదీల్లో పాలమూరు, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించిన తర్వాత ఇరు పార్టీలు ఒకదానిపై మరోటి దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. నిన్న మోదీ రాక సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్న సాయంత్రం నిజామాబాద్‌లో పర్యటించిన మోదీ రహస్యం చెబుతున్నానంటూ చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపాయి. దీనికి కేటీఆర్ కౌంటర్ కూడా ఇచ్చారు. తాజాగా, బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా కేసీఆర్‌పై ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు.

నాకు పదవులే అవసరం లేదని, తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానని, దళితుడిని సీఎం చేస్తానని చెప్పి మాటతప్పి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నప్పుడే కేసీఆర్‌కు ఉన్న పదవీకాంక్ష, రాజ్యకాంక్ష ఏపాటిదో అర్థమైందని ఎద్దేవా చేశారు. కుటుంబం మొత్తానికి పదవులు కట్టబెట్టి.. తనకు, తన కుటుంబ ఎదుగుదలకు అడ్డంగా ఉన్నవారిని తరిమికొట్టిన కేసీఆర్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని అన్నారు. సచివాలయానికి రాలేని కేసీఆర్, అలసిపోయానని ప్రధానికి మొరపెట్టుకున్న కేసీఆర్ కొడుకుని రారాజు చేయడానికి పాకులాడుతున్నారని ఆరోపించారు. తన మాటలను కాదన్నాడన్న ఒకే ఒక్క కారణంతో కీర్తించిన నోటితోనే ప్రధానిని తూలనాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌తోపాటు ఆయన కొడుకు, కూతురు, అల్లుడు సహా బీఆర్ఎస్ నాయకులు కూడా ప్రధానిపై దిగజారి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని వెల్లడించిన వాస్తవాలతో కేసీఆర్ కుటిలబుద్ధి, రాజ్యకాంక్ష, పదవీకాంక్ష ఏపాటిదో, వారికి మద్దతు తెలపడం ఎంత ప్రమాదకరమో తెలంగాణ ప్రజలకు ఇప్పుడు అర్థమైందన్నారు. తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలంటే కేసీఆర్ కుటుంబ సభ్యుడే కావాలా? ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన వేలాదిమంది ఉద్యమ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి కాకూడదా? అని ప్రశ్నించారు. ఈ కారణంగానే తనకు అడ్డుగా ఉన్న అసలైన ఉద్యమకారులపై బురదజల్లి వారిని పార్టీ నుంచి వెలివేసిన నీచబుద్ధి కేసీఆర్‌దని తీవ్రస్థాయిలో ఆరోపించారు. తమకు దక్కాల్సిన పదవులను దూరం చేశారన్న ఒకే ఒక్క కారణంతో మోదీని ఇంటిల్లిపాదీ దిగజారిపోయి విమర్శిస్తున్నారని, వారి ఆక్రోశానికి కారణం నేడు బయటపడిందని పేర్కొన్నారు.తమ పదవీకాంక్ష కోసం, రాజ్యకాంక్ష కోసం వందలాది మంది అమరుల ఆకాంక్షలను తొక్కిపెట్టి, వారి సమాధులపై కోట కట్టుకున్న కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబం కుటిల బుద్ధిని, సంకుచిత మనస్తత్వాన్ని, మోసకారితనాన్ని తెలంగాణ సమాజం ఇప్పటికైనా గుర్తించి, ఉద్యమకాంక్షను గుర్తు తెచ్చుకొని దొర గడీలను బద్దలు కొట్టాలని, గట్టిగా బుద్ధి చెప్పాలని కిషన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఏపీ, తెలంగాణ నీళ్ల పంచాయితీపై కొత్త ట్రిబ్యునల్..

- మొదటి పేజి తరువాయి

బాధ్యతలు అప్పగించేందుకు నిర్ణయించినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారు అయినట్టు పేర్కొన్నారు. విభజన సెక్షన్‌లోని సెక్షన్ 89కు లోబడే ఈ బాధ్యతలు అప్పగించినట్టు వివరించారు. దీంతో, కృష్ణా పరీవాహక ప్రాంత ప్రజలకు మేలు చేకూరుతుందని చెప్పారు.

నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం కేబినెట్ నిర్ణయించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున తాను ధన్యావాదాలు చెబుతున్నానని అన్నారు. పసుపు ఉత్పత్తితో దేశంలోనే

మహారాష్ట్ర తొలిస్థానంలో ఉండగా రెండో స్థానం తెలంగాణాదేనని తెలిపారు. పసుపు ఉత్పత్తులు పెంచే బాధ్యత, పసుపు వినియోగంపై నిర్ణయాలు బోర్డు తీసుకుంటుందని వివరించారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి సమ్మక్క, సారక్క పేరు ఖరారు కావడంపై కూడా మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ కు ఈడీ సమన్లు

ప్రముఖ బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ కు ఆన్ లైన్ బెట్టింగ్ కేసులో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. ఈ నెల 6న తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఆన్ లైన్ బెట్టింగ్ ను నిర్వహించే మహదేవ్ యాప్ ను రణబీర్ కపూర్ ప్రమోట్ చేస్తున్నారని ఈడీ చెపుతోంది. యాప్ ప్రమోషన్స్ కోసం రణబీర్ డబ్బులు తీసుకున్నారని ఈడీ వర్గాలు తెలిపాయి. ఈ యాప్ పై ఈడీతో పాలు పలు రాష్ట్రాల పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఒక ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీకి రూ. 112 కోట్లను హవాలా మార్గంలో తరలించినట్టు ఈడీ ఆధారాలను సేకరించింది. మరోవైపు ఈ ఏడాది ఫిబ్రవరిలో మహదేవ్ యాప్ ప్రమోటర్ సౌరభ్ చంద్రకర్ వివాహ వేడుక యూఏఈలో జరిగింది. ఈ వేడుకకు భాలీవుడ్ ప్రముఖులు టైగర్ ష్రాఫ్, సన్నీ లియోన్, నేహా కక్కర్, ఎల్లీ అవ్రామ్, భాగ్యశ్రీ, కృతి కర్బందా, నష్రత్ భరూచా తదితులు హాజరయ్యారు. వీరిలో పలువురికి ఈడీ సమన్లు పంపించే అవకాశం ఉన్నట్టు సమాచారం.?

## తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్.. పసుపు బోర్డుకు ఆమోదం

- మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ వివరాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వివరించారు. ఉజ్వల గ్యాస్ సిలిండర్ రాయితీ రూ.300కు పెంచారు. ఈ సిలిండర్లపై ఇప్పటికే రూ.200 రాయితీ ఉండగా అదనంగా మరో రూ.100 పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో ట్రైబల్ యూనివర్సిటీ, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. బుధవారం ఈ మేరకు సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మాజీ సీఎం అరెస్ట్ బాధాకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు తాను మంత్రిగా పని చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన అక్రమ అరెస్ట్ తనను వ్యక్తిగతంగా ఎంతగానో బాధించిందన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. చంద్రబాబు ఒకప్పుడు ఢిల్లీలో చక్రం తిప్పారన్నారు.

టీడీపీ అధినేత పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తోన్న తీరు విచారకరమన్నారు. దాదాపు 73 ఏళ్ల వయస్సు ఉన్న చంద్రబాబును అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విచారణ పేరుతోనూ ఆయనను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.

## అధిష్ఠానం నుంచి అత్యవసర పిలుపు.. హుటాహుటిన ఢిల్లీకి వెళ్లిన కిషన్ రెడ్డి

**కేంద్ర కేబినెట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలకు ప్రాధాన్యత**

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణపై బీజేపీ ఫోకస్**

**అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం కానున్న కిషన్ రెడ్డి**



హైకమాండ్ నుంచి అత్యవసర కాల్ రావడంతో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అంశాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వబోతున్నట్టు తెలుస్తోంది. గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు వంటి పలు కీలక అంశాలపై కేబినెట్ లో నిర్ణయం తీసుకోబోతున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చిందని చెపుతున్నారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కిషన్ రెడ్డి భేటీ కానున్నారు. అసెంబ్లీ ఎన్నికలపై వీరిద్దరూ లోతుగా చర్చలు జరపనున్నారు.

ఇదిలావుంచితే, నిన్న ఇందూరు సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రధాని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో వేడి పుట్టించాయి. కేసీఆర్ ఢిల్లీకి వచ్చి తనను కలిశారని, ఎన్డీయేలో చేరుతామని, కేటీఆర్ కు రాష్ట్రంలో పాలన పగ్గాలు అందించాలనుకుంటున్నానని, కేటీఆర్ ను ఆశీర్వదించాలని తనను కేసీఆర్ కోరారని మోదీ చెప్పారు. అయితే ఇది రాచరికం కాదని, బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోబోమని ఆరోజే కేసీఆర్ కు స్పష్టం చేశామని తెలిపారు. ఎన్డీయేలో బీఆర్ఎస్ చేరేందుకు తాను అంగీకరించలేదని చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన దయాకర్ చారి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రం తంగడపల్లి గ్రామంలోని 6వ వార్డ్ కి చెందిన కేతరాజు వెంకటమ్మ కి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ 52000 వేల రూపాయల చెక్ ను చక్కని కేతరాజు వెంకటమ్మ కి తంగడపల్లి మాజీ సర్పంచ్, కెవిఎస్ సేవా ట్రస్ట్ గౌరవ సలహాదారులు ముటకులో దయాకర్ చారి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. చెక్కు తీసుకున్న కేతరాజు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి, మాజీ సర్పంచ్ దయాకర్ చారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు, బొడ్డు ముత్యం, రావుల లింగస్వామి, కెవిఎస్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రవణ్ కుమార్, ఐదో వార్డ్ ప్రధాన కార్యదర్శి ఎండి అస్లాం ఖాన్, కొయ్యడ లింగస్వామి గౌడ్, పందుల నరసింహ, కేతరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ జోన్ బాధితులకు చెక్కులను అందజేసిన

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బండరావిరాల, చిన్నరావిరాల గ్రామాలలో ఒకత ప్రభుత్వాల అనాలోచిత పాలన వల్ల మైనింగ్ జోన్ లో భూములు కోల్పోయిన రైతులకు బుధవారం మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 50 మంది నష్టపోయిన రైతులకు 9.9 కోట్ల రూపాయల చెక్కులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి అందజేశారు. మిగిలిన 159 మంది రైతులకు సర్వేనెంబర్ 293/1 లో ప్లాట్ల కేటాయింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. బండరావిరాల, చిన్నరావిరాల గ్రామాల సర్వేనెంబర్ 268 గురించి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజుల్లోనే ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తోని జీవో గురించి మాట్లాడానని అన్నారు. రెండు గ్రామాలకు చెందిన మొత్తం రైతులు 209 మంది అయినారు. నా రాజకీయ జీవితంలో ఏ ఫైలు వెంటబెట్టుకొని తిరగానంతగా బండరావిరాల, చిన్నరావిరాల ఫైలు గురించి తిరిగాను అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మా అమ్మ దశదినకర్మ రోజు వచ్చినప్పుడు ప్రత్యేకంగా మీ గ్రామాల గురించి మాట్లాడి ప్రత్యేకంగా జీవో తీసుకొచ్చి 50 మందికి చెక్కులు తీసుకురావడం జరిగిందన్నారు. మిగతా 159 మందికి కూడా న్యాయం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. నేను అ రోజే చెప్పిన చెక్కులు తీసుకొని మీ గ్రామానికి వస్తానని అదే మాట ప్రకారం ఈరోజు చెక్కులు తీసుకొని వచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మండల బారాస పార్టీ అధ్యక్షులు కొత్త లావణ్యకిషన్ గౌడ్, రంగారెడ్డి జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, ది బాటసింగారం సహకార సంఘం బ్యాంకు చైర్మన్ లెంక్కల విఠల్ రెడ్డి, బండ రావిరాల సర్పంచ్ కవాడీ శ్రీనివాస్ రెడ్డి, చిన్నరావిరాల సర్పంచ్ సురకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి దంతూరి అనిత మహేందర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు పూజారి చక్రవర్తి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, రైతులు, చెక్కుల లబ్ధిదారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో ఆశా వర్కర్ల ఆందోళన.....



**మేడ్చల్, అక్టోబర్ 4,(శుభ తెలంగాణ)**మేడ్చల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఆశ వర్కర్లు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమ పారితోషకాలను 18 వేలకు పెంచు ఫిక్స్ వేతనం అందించాలని. ఆశ వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశ వర్కర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఏఎన్ఎం,జిఎన్ఎం పోస్టులల్లో ఆశ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని. అలాగే ప్రమాద బీమా సౌకర్యం రూపాయల 5 లక్షలకు పెంచాలని. ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని.సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపజేయాలని, పారితోషకం లేని అదనపు పనులను ఆశ వర్కర్ల తో చేయించకూడదని. ఒక ఆశ వర్కర్ కి 1000 పాపులేషన్ చేయాలని, అలాగే ఆశ వర్కర్లకు పని భారం తగ్గించాలని. తమ డిమాండ్లను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు లేనిపక్షంలో సెప్టెంబర్ 25 నుండి నిర్వాహక దీక్ష వెళ్తామని హెచ్చరించారు..

# సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా: శుభ తెలంగాణ :**చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో రూ. 13 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మియాపూర్ డివిజన్ పరిధిలోని నీలిమ గ్రీన్స్, ప్రగతి ఎనక్లేవ్, డీకే ఎనక్లేవ్, జయప్రకాష్ నగర్,డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, శ్రీజ బృందావనం, పీకే ఎనక్లేవ్, మయూరి నగర్ కాలనీలలో రూ. 3 కోట్ల రూపాయల అంచనావ్యయంతో చెపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో మంత్రి కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా మియాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు.

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :**

**మంజూరైన అభివృధి పనుల వివరాలు....**

1.నీలిమ గ్రీన్స్, ప్రగతి ఏనక్లేవ్ కాలనీలలో రూ. 60.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు
2. డీకే ఏనక్లేవ్ కాలనీలో రూ. 40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు.
3. జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో రూ. 30.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు.
4. డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ,శ్రీజ బృందావనం, బి కే ఏనక్లేవ్ కాలనీలలో రూ. 87లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు
5. మాయూరి నగర్ కాలనీలో రూ. 83.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు

పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే నాలక్ష్యం






- ఖైతాపురం,ఎల్లగిరి, ధర్మోజిగూడెం, తాళ్లసింగారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం కైతాపురం, ఎల్లగిరి, ధర్మోజి గూడెం, చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామానికి ఉదయం 7గంటలకే ఎమ్మెల్యే చేరుకున్నారు. హెచ్ఎండిఏ నిధులు రూ.30లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వెంటనే ఎల్లగిరి గ్రామానికి చేరుకున్నారు. ఎల్లగిరి గ్రామ సర్పంచ్ రిక్కల ఇందిర సత్తిరెడ్డి పుష్పగుచ్చం అందించి ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. హెచ్ఎండిఏ నిధులు రూ.30లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వెంటనే ధర్మోజిగూడెం వెళ్లారు. ధర్మాజీగూడెం గ్రామ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొంత బుచ్చిరెడ్డిలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. హెచ్ఎండిఏ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారం గ్రామానికి చేరుకున్నారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తాళ్ళసింగారం పరిధి కొత్తగూడెంలో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్నీ రంగాల్లో మునుగోడు నియోజకవర్గ మొత్తాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని,ఆదిశగానే పనిచేస్తున్నానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ సొంతమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిచి, కేసిఆర్ హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో మునుగోడు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. మునుగోడు ఉపఎన్నికల తర్వాత నియోజకవర్గంలోని గ్రామాలన్నీ అభివృద్ధి సాధించి కళకళలాడుతున్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సర్పంచ్ లు గుడ్డేటి యాదయ్య, రిక్కల ఇందిర సత్తిరెడ్డి, చిన్నం లావణ్య మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి స్వామి, బండమీది మల్లేశం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కిష్టయ్య, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, ఉప సర్పంచ్ లు కొంతం రామకృష్ణారెడ్డి, సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు రిక్కల బాలకృష్ణారెడ్డి, బత్తుల సింహాద్రి, జువ్వి శివకుమార్, అల్మాస్ పేట స్వామి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సలహా




**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**05.10.2023న టెక్ మహీంద్రా, మాదాపూర్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్యూరోక్రాట్లతో ఎన్నికల కమిషన్ సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని, వేదిక చుట్టూ ఉన్న రోడ్లపై మరియు 08:30 గంటల మధ్య చుట్టుపక్కల ప్రాంతాలలో భారీ ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది. 11:30 గంటల వరకు.

లెమన్ ట్రీ హోటల్ నుండి సి 2 వరకు, కేబుల్ బ్రిడ్జ్ నుండి ఐక్య రోటరీకి మధ్య ఉన్న కార్యాలయాలు,

ఐక్య రొటేటరీ నుండి సైబర్ టవర్లు, కొత్తగూడ నుండి హైటెక్స్, ఈ ప్రాంతం చుట్టూ కొన్ని ట్రాఫిక్ నిబంధనలు ఉండవచ్చు కాబట్టి తదనుగుణంగా ప్లాన్ చేయవచ్చు. ప్రశాంతంగా ఉండేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు ట్రాఫిక్ ప్రవాహం, అయితే 05.10.2023న కింది మార్గాల్లో భారీ ట్రాఫిక్ ఉండవచ్చు


**పగటి సమయం:**

1. లెమన్ ట్రీ జంక్షన్ – ఫీనిక్స్ అరేనా రోడ్ –టెక్ మహీంద్రా రోడ్ – సి 2 జంక్షన్.
2. ఐక్య రోటరీ – లెమన్ ట్రీ జంక్షన్ – సైబర్ టవర్ జంక్షన్.
3. కేబుల్ బ్రిడ్జ్ సి గేట్ జంక్షన్ – ఐక్య రోటరీ.
4. కొత్తగూడ జంక్షన్ నుండి సైబర్ టవర్ జంక్షన్ వరకు.

కావున ప్రయాణికులు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అనువైన ప్రత్యామ్నాయ రహదారులను వినియోగించుకోవాలని సూచించారు.

కావున, సంబంధిత వాటాదారులు మరియు ప్రయాణీకులు అందరూ దీనిని అనుసరించవలసిందిగా అభ్యర్థించడమైనది పైన సలహా మరియు ట్రాఫిక్ సాఫీగా సాగేలా ట్రాఫిక్ పోలీసులకు సహకరించండి.

# తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా...



**మేడ్చల్ జిల్లా, అక్టోబర్ 4,(శుభ తెలంగాణ)**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మేడ్చల్ మండల్ లోని ప్రభుత్వ పాఠశాల వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో వేతనాలు పెంచుతూ ప్రకటించినప్పటి నుండి జీవో నెంబర్ 8 ప్రకారం ఏరియస్ తో సహా చెల్లించాలని,అలాగే పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని,మధ్యాహ్న భోజనం నిర్వాహకులను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని. అలాగే విద్యార్థులకు అందించే కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని మెస్ చార్జీలను పెంచాలని అదేవిధంగా తమకు ప్రభుత్వం ప్రొసీడింగ్ ఆర్డర్ తో పాటు గుర్తింపు కార్డు ఇవ్వాలని అన్నారు.అక్రమ తొలగింపులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని.అలాగే వంట చేసే స్థలంలో షెడ్డు నిర్మించాలని వాటితోపాటు వంట పాత్ర అందుకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించాలని. తమకు కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలని.అలాగే సామాజిక భద్రత కల్పించాలని ప్రమాద బీమా,ఈ.ఎస్.ఐ,పీఎఫ్ సౌకర్యం వంటివి కల్పించి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథకంలో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ముఠాను పట్టుకున్న చందానగర్ పోలీసులు





**రంగారెడ్డి శుభ తెలంగాణ :** (3) అంతర్ రాష్ట్రాలు మరియు (2) స్థానిక డ్రగ్ పెడ్లర్లు - స్వాధీనం చేసుకున్న (18) గ్రాములు ఎం డి ఎం ఏ (1) బైక్ మరియు ఇతరాలు అన్నీ రూ. 2 లక్షలు.

03/04-10-2023 నాడు, చందానగర్ పోలీస్, సైబరాబాద్ కమిషనరేట్‌తో పాటు (టి ఎస్ ఎం ఎ బి) యొక్క స్లీత్‌లు సైబరాబాద్‌లోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్ అంటే ఎం డి ఎం ఏ కలిగి ఉన్న (5) వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి (18) గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు:

1) అఖిల్ ఎం జి , గియా గెస్ట్ హౌస్, అంజునా బీచ్, గోవా.
2) సూర్య కిస్సన్, తూర్పు గోదావరి జిల్లా, ఏపీ.
3) రోహన్ పాల్, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఏపీ.
4) తోట సురేందర్, హబ్సిగూడ, హైదరాబాద్.
5) బేలె అరుణ్ కుమార్, హబ్సిగూడ, హైదరాబాద్

స్వాధీనం చేసుకున్న ఆస్తి:

1) ఎం డి ఎం ఏ ఔషధం - (18) గ్రాములు
2) బజాజ్ పల్సర్ బైక్ - (1) టీ ఎస్ 26సి 2528
3) సెల్ ఫోన్లు %-- (7)

%ఎం ఓ %ఢ% కేసు వివరాలు:

కేరళ రాష్ట్రానికి చెందిన, గోవాలో నివాసం ఉంటూ, హాస్టల్ మేనేజర్‌గా పనిచేస్తూ గోవాలోని పర్యాటకులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుడు అఖిల్ ఎం.జి. ఇతర నిందితులు 1) సూర్య కిస్సన్ మరియు 2) రోహన్ పాల్ వారి గోవా పర్యటనలో ఎం జి అఖిల్‌తో పరిచయమయ్యారు మరియు అతని నుండి క్రమం తప్పకుండా మాదకద్రవ్యాలను కొనుగోలు చేసి, హైదరాబాద్ మరియు ఏపీ లోని రాజమండ్రిలోని పేద వినియోగదారులకు విక్రయించారు. మిగిలిన ఇద్దరు పెడ్లర్లు 1) సురేందర్ మరియు 2 ) అరుణ్ కుమార్‌కు సూర్య కిస్సన్‌తో పరిచయం ఏర్పడింది మరియు అతని నుండి ఎం డి ఎం ఏ కొనుగోలు చేయడం మరియు సులభంగా డబ్బు సంపాదించడం కోసం అవసరమైన కస్టమర్‌లకు విక్రయించడం అలవాటు చేసుకున్నాడు.

విశ్వసనీయ సమాచారం మేరకు 03/04-10-2023 రాత్రి నిందితుడు అఖిల్ ఎం జి చందానగర్‌కు వచ్చి (04) డ్రగ్ పెడ్లర్లందరికీ ఎం డి ఎం ఏ సరఫరా చేయడానికి వచ్చినప్పుడు, (టి ఎస్ ఎం ఎ బి) దళారులు చందానగర్ పిఎస్ సిబ్బంది వారిని పట్టుకుని 18 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2 లక్షల విలువైన ఎం డి ఎం ఏ, 1 బైక్ మరియు చందానగర్ పిఎస్ లో ని ఎన్ డి పి ఎస్ చట్టం-1985లోని క్రైమ్ నం.791/2023 యూ/ఎస్ 8(సి) ఆర్/ డబ్ల్యు 22(సి), 27, 29 కేసు నమోదు చేశారు. సైబరాబాద్.

సాధారణ ప్రజలకు అప్పీల్:

ఇటీవలి కాలంలో అనేక మంది యువకులు/విద్యార్థులు డ్రగ్స్/గంజాయికి అలవాటు పడడం, నేరాలు చేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం మనం చూశాం. ఈ విపత్తుకు అనేక కుటుంబాలు బలి అయ్యాయి. యువత/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి బారిన పడవద్దని (టి ఎస్ ఎం ఎ బి), హైదరాబాద్ సిటీ పోలీస్ నుండి ఇది ఒక విపరీతమైన అభ్యర్థన మరియు తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని మరియు పోలీసులను సంప్రదించడానికి లేదా పోలీసులకు సమాచారం అందించడానికి సంకోచించకండి. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి డ్రగ్ ఫ్రీ సిటీ కోసం పాటుపడేందుకు ఫోన్ నెం.8712671111.

పై అరెస్టులను గుమ్మి చక్రవర్తి, ఎస్ పి (టి ఎస్ ఎం ఎ బి), సిహెచ్.శ్రీధర్, డి.ఎస్.పి (టి ఎస్ ఎం ఎ బి) ఆధ్వర్యంలో పి.రమేష్ రెడ్డి, శ్రీ పి. రాజ శేఖర్, %+.వా%. డేనియల్, ఇన్స్పెక్టర్లు ఆఫ్ పోలీస్, సి.వెంకట రాములు, ఎస్ ఐ ఆఫ్ పోలీస్ (టి ఎస్ ఎం ఎ బి) ప్రత్యేక కృషితో పి సి.9508 బి.శివ మరియు (టి ఎస్ ఎం ఎ బి) సిబ్బందితో పాటు చందానగర్ పోలీసులు, సైబరాబాద్.

పోలీసు సూపరింటెండెంట్,
టి యస్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, (టి ఎస్ ఎం ఎ బి)
హైదరాబాద్.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 8,వ వార్డులో ఎమ్మార్వో ఆఫీస్ నుండి జయశ్రీ గార్డెన్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు బుధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం కాలనీవాసులు చైర్మన్ వెన్ రెడ్డి రాజును శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులు, బండమీది మల్లేష్, కాంట్రాక్టర్ శ్రీశైలం, ఎలమోని ఆఘయ్య, నవీన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఏనిగా రఘుపతి రెడ్డి, పునిపాక యాదగిరి,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**వలిగొండ శుభ తెలంగాణ :**వలి గొండ పట్టణ కేంద్రంలో ని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈసమావేశంలో వలిగొండ రామన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి వార్డుకు బూతు సభ్యులను నియమించాలని మరియు రాబోయే ఎన్నికల్లో మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి సర్పంచులు తుమ్మల వెంకట్ రెడ్డి గూడూరు శివశాంత్ రెడ్డి సోలిపురం సాగర్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి చిట్టెడి జనార్దన్ రెడ్డి ఏనుగు అంజిరెడ్డి మొగిలి పాక నరసింహ మాజీ మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సీనియర్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ బిఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ మామిళ్ల రత్నయ్య ఐటిపాముల రవీంద్ర టౌన్ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి కొండూరు వెంకటేశం ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు ఎడవెల్లిశాంతి కుమార్ మాజీ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త పోలేపాక బిక్షపతి మరియు జిల్లా నాయకులు మండల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని సమావేశం నిర్వహించారు.

# మైనంపల్లికి ఘన స్వాగతం పలికిన రాజిరెడ్డి






**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా శ్రీ వనదుర్గ భవాని ఏడుపాయల దర్శనానికి వెళ్తున్న మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావుకు కౌడిపల్లి పట్టణ కేంద్రంలో ఘన స్వాగతం పలికిన పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, మల్లేష్ గౌడ్, పీసీసీ మైనారిటీ కార్యదర్శి హకీమ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రియాజ్,ఎన్ యస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం సర్వేలు గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్వేల్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బాటలో నడవాలని బీఆర్ఎస్ పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. యువకులు, నాయకులు అనేకమంది బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందని పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిలా పనిచేయాలని, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పార్టీలోకి చేరిన వారిలో కట్టెల మహేష్, కట్టెల వెంకటేష్, వరికుప్పల ఐలేష్ ,వరి కుప్పల రవి, వరికుప్పల రాజశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం జడ్పీటీసీ సభ్యులు వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, సర్వేల్ సర్పంచ్ కట్టెల బిక్షపతి, ఎంపీటీసీ లు ఈసం యాదయ్య, నర్రి పావని నరసింహ, జిల్లా నాయకులు నలపరాజు స్వామి ,బిఆర్ఎస్ వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య, వర్ధమ్ శేఖర్, వర్ధమ్ నాగార్జున, వరికుప్పల శ్రీను, చిలక రాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దబ్బా వెంకట్ నర్సు ఆశయాలను కొనసాగిస్తాం



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ దబ్బా వెంకట నర్సు సంతాప సభను బుధవారం బయ్యారం మండలం గంధంపల్లిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గంధంపల్లి గ్రామ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ కందగట్ల రాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య. బయ్యారం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు. పార్టీ జిల్లా నాయకులు జి సక్రులు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకట నర్సు అత్యంత వెనుకబడిన ఆదివాసీ కుటుంబంలో జన్మించాడని కామ్రేడ్ వెంకట నర్సు చిన్నతనము నుండే ఈ ప్రాంతంలో జరుగుతున్న దోపిడి అని చి వే తను చూసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయాలకు ఆకర్షితుడై జీతగాళ్ల సంఘంలో సభ్యుడుగా చేరి కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో జీతగాండ్ల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడు. ఆనాడు అజ్ఞాత నాయకులైన కామ్రేడ్ దొరన్న. బాటన్న. ఎల్లన్న. లింగన్న లకు కొరియర్గా పనిచేశాడు ఈ సందర్భంలోనే పార్టీపై నిర్బంధము వచ్చినప్పుడు ప్రతిఘటన దళాల్లో కొనసాగాడు. ఈ క్రమంలో పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించిన మాఫియా ముఠాను ఎదుర్కొనే సందర్భంలో జరిగిన దాడులలో తాను ప్రత్యక్షంగా పాల్గొన్నా డు. కామ్రేడ్ వెంకట నర్సు చాలా మొండివాడు అలాగే అత్యంత ధైర్యవంతుడు ఉద్యమ రక్షణ కోసం తన వంతు పాత్రను క్రియాశీలకంగా పోషించాడని వారన్నారు కామ్రేడ్ వెంకట నర్సు గ్రామం నుండి రాష్ట్ర వరకు జరిగిన అనేక ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక పాత్రని పోషించాడు. ఈ సందర్భంలోనే ఖమ్మంలో మిర్చి రైతులపై పోలీసుల లాఠీ చార్జిని ఎదుర్కొని కామ్రేడ్ దొరన్నతో పాటు చంచల్గూడ జైల్లో ఉన్నాడు. కామ్రేడ్ వెంకట నర్సు పై 10 అక్రమ కేసులు మోపబడిన వి అంటే నే ఉద్యమంలో ఎలాంటి సురుకైన పాత్రను పోషించా డో అర్థమవుతుందని వారన్నారు. కామ్రేడ్ వెంకట నర్సు పార్టీలో చేరిన నాటి నుండి తుది శ్వాస వరకు కూడా అనేక నిర్బంధాలను తప్పుడు కేసులు శత్రువుల దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఉద్యమంలో కొనసాగాడు. కామ్రేడ్ వెంకట నర్సు మరణం విప్ల ఓద్యమానికి ప్రధానంగా బయ్యారం మండల ప్రజా ఉద్యమాలకు తీరని లోటుగా భావిస్తున్నాం. కామ్రేడ్ వెంకట నర్సు ఏ ఆశయ సాధన కోసం పనిచేశాడో ఆ లక్ష సాధన కోసం మనమందరం పనిచేసినప్పుడు మాత్రమే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వార మౌతామని అన్నారు. ఈ సంతాప సభలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి పూనేం భిక్షమన్న. తోకల వెంకన్న. రామచంద్ర మురళి. చందు వీరన్న. అవిర నారాయణ.గండెల పుణేష్. ఎస్ సీతారాములు. వీరస్వామి. నిరంజన్. సైదులు నాయకులు. యాకయ్య. ప్రవీణ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి తండ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ.



**శుభ తెలంగాణ :**డోర్నకల్ మండలం బొడ్రాయితండా గ్రామంలోని ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా. అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తేజవాత్ గమ్మిరాజు ఆధ్వర్యంలో ప్రారంభమైందిఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతుందని. మహిళల ఆత్మగౌరవం నిలబెట్టేలా. మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న . కేసీఆర్ కు.రాష్ట్రంలోని మహిళలందరూ మద్దతుగా నిలబడాల్సి ఉందన్నారు.. వారిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి అండగా నిలవాలి అన్నారు. మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తేజావత్ భాస్కర్.. గ్రామ పార్టీ అధ్యక్షులు భానోత్ వెంకన్న.. డీలర్ తేజావత్ రాజు నాయక్.. వివో బాసు.. గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు ఏజేఆర్



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దుబ్బ నాగార్జున యొక్క కుమారుడు దుబ్బ అరుణ్ కుమార్ శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండడంతో ఇటీవల సర్జరీ జరిగింది. వారి యొక్క పరిస్థితిని అర్థం చేసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని తెలుసుకుని స్పందించడం జరిగింది. వారి చికిత్స కోసం అయినా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలీ దశ ఉద్యమకారులని ఆదుకోవాలి

● కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో తెలంగాణ మలి దశ ఉద్యమ కారులను గుర్తించి వారిని ఆదుకోవాలని కొనసాగుతున్న 3 రోజుల రిలే నిరాహర దీక్ష లో భాగంగా బయ్యారం బస్టాండ్ సెంటర్ లో రెండవ రోజు రిలే నిరాహర దీక్ష రెంటాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం 2001 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనకోసం పని చేసిన ఉద్యమ కారులను ఆదుకోవాలని వారికి ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కెసిఆర్ గారు ఉద్యమ నాయకులని మరచి ఏదతే సమైక్యంధ్ర వదూలని బుచ్చిగా చూపించి తెలంగాణ రాష్టం వచ్చాక సమైక్యంధ్ర సంకలో దురారణి కెసిఆర్ కుటుంబ లబ్ది కోసం తెలంగాణ రాష్ట్రం తేలేదు అని ఉద్యమ నాయకులను విస్మరస్తే పతనం తప్పదు అని ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమ కారులని ఆదుకోవాలని ఉద్యమ కారూలకి 25 వేల పెన్షన్ తో ఉద్యమ కారుల పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందిచాలి భూమి లేని నిరుపేదలకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు 5లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు ఉద్యమ కారులకుఅందించాలని, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కాలిపించాలని కోరుతూ



ఈ నిరాహర ధీక్షను ఈ రిలే దీక్షలకు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు,ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు మద్దతు తెలుపాలని కోరుకుంటూన్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో బయ్యారం మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు, వన్నం రామారావ్, అడిదెల వీరబద్రం నాయిని శ్రీనివాస్ రెడ్డి, బానోత్ మోహన్ జీ, కాసం ఉప్పల్ రెడ్డి, , మీసాల వెంకటయ్య, , కుక్కల శరబందు,గుండాగాని రామానాధం, ఆవుల లింగయ్య, గుండాల శ్రీనివాస్, జెల్లి ,నకిర యాదగిరి , కాడ బోయిన వెంకన్న,వెంకట్ నారాయణ,పిట్టల వీరన్న, మెగారబోయిన శ్రీను, ఎక్కంబరం , , గుగులోత్ బధ్రు, ఉప్పలయ్య, మధార్ బయగల శ్రీను,నిమ్మరబోయిన వెంకన్న,కుక్కల ఎల్లయ్య, ,, , శిధ్రబోయిన శ్రీను,వెంకన్న,, బాస్కర్, గుండ్ల బాబు, సప్పావత్ బాస్కర్, గడ్డం వీరారెడ్డి, పాల్గొన్నారు

## స్వంత గ్రామంలో ప్రచారం ప్రారంభించిన అందోల్ అసెంబ్లీ బి.ఎస్.పి. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పారం ప్రకాశం





**శుభ తెలంగాణ :**ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్టంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ నియోజకవర్గం నుండి బి.ఎస్.పి. పార్టీ అభ్యర్థిగా ముప్పారం ప్రకాశంను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మంగళవారం నాడు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ప్రకాశం పేరును కూడా చేర్చినారు. అందోల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించినందుకు, బీఎస్పీ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముప్పారం ప్రకాశం నేడు తన సొంత గ్రామమైన అందోల్ మండలం జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మరియు డాకూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను సమర్పించి, అనంతరం ఆయనకు రాజకీయంగా, అనేక రకాలుగా అండదండలు అందించిన వారి గ్రామ పెద్ద కీర్తిశేషులు జి.ఆర్.కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించి, డాకూర్ గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులను శాలువాలతో సత్కరించి, తన రాజకీయ పోరాటానికి, రాబోయే ఎన్నికలలో బీఎస్పీ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లె కుమార్ గౌడ్, నాయకులు గౌతపూర్ ప్రకాష్, పల్లె కిరణ్ కుమార్, బేగరీ హరీష్, దయాకర్, ఈశ్వర్, రాములు, శ్రీధర్ రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## రైతులను హత్య చేసిన అజయ్ కుమార్ మిశ్రా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్త రఫ్ చెయ్యాలి.

సంయుక్త కిమోర్చా(ఎస్ కే యం) నేతల డిమాండ్




**మహబూబాబాద్ జిల్లా బయ్యారం శుభ తెలంగాణ** :సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ. లక్కింపురి కేరి ఘటనకు భాధ్యుల పై చట్టపరరంగా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడాన్ని నిరశిస్తు.లఖింపూర్ కేరి ఘటనలో అమరులైన వారిని స్మరిస్థు మంగళవారం బయ్యారంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేయడం జరిగింది.ఈకార్యక్రమాన్ని ఉద్దేసించి అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)రాష్ట్ర కోశాదికారి నందగిరి వెంకటేశ్వర్లు.బయ్యారం మండల అధ్యక్షులు రామగిరి భిక్షం.రైతు సంఘం రాష్ట్ర నాయకులు మండా రాజన్న.జిల్లా నాయకులు నంబూరి మధు.భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు ఎస్.కె.మదార్.కార్యదర్శి బిల్లకంటి సూర్యం.జిల్లా సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య.ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)జిల్లా కార్యదర్శి ఊకే పద్మ మాట్లాడారు.ఇంకా ఈకార్యక్రమంలో రైతు,రైతు కూలి సంఘాల,కార్మిక సంఘాల నాయకులు రామచంద్రుల మురళి.వల్లాల వెంకన్న.కూనూరి యుగందర్.మోహన్.బుచ్చయ్య.తదితరులు పాల్గొన్నారు...

# పలు కుటుంబాలకు సంతాపం, టీ స్టాల్ ప్రారంభోత్సవం.



**జిల్లా కో ఆప్షన్ ఎండి.ఖాసిం.**

**మహబూబాబాద్ శుభ తెలంగాణ** :గూడూరు మండలంలోని పలు వ్యక్తులు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన తెలియగానే జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖాసిం వారి ఇంటికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మర్రి మిట్ట గ్రామపంచాయతీ పరిధిలోని తోట దశృతండా లో జ్వరం వచ్చి ఆకస్మికంగా భానోత్ వెంకన్న కుమార్తె కళ్యాణి (12) మరణించడంతో ఆ కుటుంబాన్ని ఖాసీం ఓదార్చారు. అదేవిధంగా మట్టేవాడ గ్రామంలోని హనుమాన్ తండాకు చెందిన వృద్ధుడు అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరమని కో ఆప్షన్ ఎండి ఖాసిం వారి పార్థివదేహానికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలుపుతూ,మట్టేవాడ గ్రామానికి చెందిన బొమ్మోజు.బాలకృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అతని ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి రోడ్డు మార్గం గుండా ప్రయాణించే వారందరూ జాగ్రత్తగా ప్రయాణించాలని రాత్రూలు అయినప్పుడు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన బాలకృష్ణకు సూచనలు ఇవ్వడం జరిగింది.

**టీ స్టాల్ ప్రారంభించిన ఖాసిం.**

గూడూరు మండలంలోని మట్టేవాడ గ్రామంలో ఆంగోత్.బాలు టీ స్టాల్ ను ప్రారంభించడానికి జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖాసింను ఆహ్వానించగా ఖాసిం రిబ్బన్ కట్ చేసి టీ స్టాల్ ప్రారంభించారు. కాసిం మాట్లాడుతూ బాలు టీ స్టాల్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తుండడంతో సంతోషకరమని దినదినాభివృద్ధి చెందాలని గ్రామంలో చిన్న పెద్ద తారతమ్యం



లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండాలని ఆయన అన్నారు. జవిదోద్దీన్,నవీన్ మందుల ప్రవీణ్ గ్రామస్తులు ఉన్నారు.



## బొజ్జ గణపయ్యకు కోటి వందనాలు కుసంగి వినాయకుడు నేడే నిమజ్జనం



**శుభ తెలంగాణ :** మండల పరిధిలోని కుసంగి గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం దగ్గర చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అందులో భాగంగా చత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు అనగా తేదీ 4 గురువారం నాడు వినాయకుడి నిమజ్జనం ఉంటుందని అన్నారు కుసంగి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ నుండి స్థానిక స్కూల్ వరకు ఆటపాటలతో డప్పు చప్పులతో డిజె సౌండ్ లతో వినాయకుని ఊరేగించి రాత్రి 12 తర్వాత నిమజ్జనం చేస్తామని యూత్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మెదక్ జిల్లా కో- ఆప్షన్ సభ్యులు యూసుఫ్ చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు కుమ్మరి ఆగమయ్య (రాజు), ఉపాధ్యక్షులు యొనగండ్ల ప్రవీణ్, కార్యదర్శి భూపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, యూత్ మెంబర్స్, శ్రీధర్ పటేల్ శివకృష్ణ ,రమేష్,మహేష్, సాయిరామ్ నవీన్, శంకర్, మల్లేశం, శివకుమార్, నందు, ఆనంద్, కొండల్, ఇబ్రహీం చరణ్, గౌస్, శివ, ప్రశాంత్ లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ అబెద బేగం, ఉపసర్పంచ్ ప్రేమిల మల్లేశం, విఠల్. షరీఫ్, కృష్ణ, నారాయణ రెడ్డి, వీరారెడ్డి , మాజీ ఎంపీటీసీ మల్లయ్య ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, కుంట నారాయణ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన బొడ్డు శ్రీనివాస్ రెడ్డి



**శుభ తెలంగాణ** :చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నివాసముంటున్న వీరమల్ల గోపమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 25 వేల రూపాయల చెక్కును చౌటుప్పల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి తన చేతుల మీదుగా బుధవారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఆసరా పింఛన్లు, రైతులకు రైతుబంధు, దళిత బంధు, బీసీ బంధు మొదలైన అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ఆదుకుంటున్నారన్నారు. మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుకున్న వీరమల్ల గోపమ్మ తనకు చెక్కు రావడానికి సహకరించిన మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోడిగే అరుణ బాలకృష్ణ గౌడ్ ,రామాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, పల్చం గంగారాములు, మునుకు సత్యనారాయణ గౌడ్, భువనగిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన మెస్ చార్జీలు అమలు చేయాలని వినతిపత్రం

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**తెలంగాణలోని గురుకుల బాలికల పాఠశాలలకు మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపినారని కానీ ఇంతవరకు అవి అమలు కావడం లేదని వెంటనే అమలు చేయాలని కోరుతూ హైదరాబాదులోని తెలంగాణ గురుకుల కార్యదర్శికి చౌటుప్పల్ టి ఎస్ ఆర్ జె సి గురుకుల బాలికల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు కలిసి వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం మెస్ ఛార్జ్ లను వెంటనే అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి తోడ్పాటు అందించాలని అన్నారు. పాత మెస్ ఛార్జీల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఈ విద్యా సంవత్సరం జూలై నుంచి అమలు చేస్తామన్నారు కానీ




విద్యా సంవత్సరం సగం పూర్తి అయిన ఇంతవరకు అమలు కాలేదని అన్నారు.

## కత్తి.స్వామిని సన్మానించిన బెల్లయ్య నాయక్.



**శుభ తెలంగాణ :** గత కొన్ని సంవత్సరాలుగా గూడూరు మండల కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులుగా పనిచేసిన కత్తి స్వామి, బ్లాక్ అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా ఆయనను ఏఐసీసీ ఆదివాసి వైస్ చైర్మన్ తేజవాత్. బెల్లయ్య నాయక్ శాలువతో సన్మానించడం జరిగింది. కార్యకర్తల కష్టసుఖాలలో ఇన్ని సంవత్సరాలు పాలుపంచుకొని వారిని వెన్నంటే ఉండి నడిపించిన నాయకుడు కత్తి.స్వామి బ్లాక్ అధ్యక్షులుగా ఎంపిక అవడం సంతోషకరమని ముందు తరుణంలో కూడా వారి సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడు ఉండాలని బెల్లయ్య నాయక్ కోరారు. ఈ సన్మానంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనవత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బిరం.శ్రీపాల్ రెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు హరినాయక్ లు పాల్గొన్నారు.

